తెలుగు దినపత్రిక
# సిద్ధిపేట పవర్
ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం 20-02-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 33 వెల : 06 రూ

# కాషాయమైన సిద్దిపేట

- సిద్దిపేటలో హిందువాహిని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి
- కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది








సిద్దిపేట పవర్ దినపత్రిక: ప్రపంచ దేశాలు భారతదేశం హిందూ దేశంగా మారుతుందని స్వామి తెలిపారు. బుదవారం చత్రపతి శివాజీ ఆధ్వర్యంలో సిద్దిపేట లో భారీ ర్యాలీ ఎల్లమ్మ దేవాలయం నుండి భారీ మామ్ , టాకీస్ చౌరస్తా, వీరసావర్కర్ చౌరస్తా నుండి ర్యాలీలో హిందూ కార్యకర్తలు, బజరంగ్ దళ్, నాయకులు, హిందూ భక్తులు అధిక సంఖ్యలో వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ముఖ్య భారతి స్వామి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్వామీజీ మాట్లాడుతూ.. ఇది 1947 రాముడు ఉన్నాడని వచ్చేది రామరాజ్యం అని పోరాటం చేశాడని, హిందూ ధర్మాన్ని కాపాడిన హిందుమతాన్ని ఆచరిస్తున్నాయని, భవిష్యత్తులో భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి జయంతి సందర్భంగా హిందూ వాహిని నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని రేణుక చౌరస్తా,సుభాష్ రోడ్, అంబేద్కర్ చౌరస్తా, విక్టర్ శివాజీ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ విశ్వహిందూ పరిషత్ ఏబీవీపీ బీజేవైఎం బిజెపి పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం శివాజీ చౌక్ అతిథిగా భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాదని,2025 అని ఇప్పుడు అయోధ్యలో అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ విరోచిత ఒక మహాయోధుడని కొనియాడారు. నేటి యువత చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడిచి హిందూ ధర్మాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వక్త గా హాజరైన సామాజిక సమరస్య వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పన ప్రసాద్ జి మాట్లాడుతూ భారతదేశానికి చావు లేదని ఎందరో మహానుభావులు పుట్టిన దేశం భారతదేశం అని కొనియాడారు. భారతదేశ చరిత్ర గురించి శివాజీ పాలన గురించి తెలియజేశారు. కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని, భారతదేశాన్ని రక్షించే ఏకైక వ్యవస్థ కుటుంబ వ్యవస్థ అని అన్నారు. మన దేశం మరో 10 ఏళ్ల కాలంలో కీలక మార్పు రాబోతుందని అన్నారు. స్వాతంత్రం వచ్చాక ఆర్థికంగా 108 స్థానం నుండి 5వ స్థానానికి భారతదేశం ఎదిగిందని అన్నారు. ఈ సభలో చిన్నారుల నృత్యాలు, బ్యాండ్ బాజాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు వేణుమాధవ్, భూమిరెడ్డి, శివాజీ, లక్ష్మణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటూ హక్కు ప్రతి ఒక్కరికీ ఆయుధం

- ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు
- రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్



సిద్దిపేట పవర్ దినపత్రిక: ఓటూ హక్కు ప్రతి ఒక్కరికీ ఆయుధం అని రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనం లో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీ గ్యాదరి పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగులకు రోజుకు పది కోట్లు నెలకు మూడు వందల కోట్ల రూపాయల బకీయిలను చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. తాము రోజుకు ఇరువై కోట్లు నెలకు ఆరువందల కోట్లు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. పెన్షన్ సౌకర్యం గురించి సీఎం తో మాట్లాడమని విశ్రాంతి ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారికి ఇవ్వవలసిన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే ఉద్యోగులకు ఇప్పటివరకు ఐదు డి ఎ లకు ఒక డి ఎ మాత్రమే ఇచ్చారని మిగిలిన వాటిని కూడా విడుదల చేయాలని కోరగా రాబోయే బడ్జెట్ లో ఉద్యోగుల కు ఉన్న సమస్యలను తీర్చుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే మార్చి మొదటి వారంలో టీఎన్జీవో లతో దుద్దిల్ల శ్రీధర్ బాబు, బట్టి విక్రమార్క లతో సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం తెలిపారన్నారు. కాబోయే ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, పట్టబద్రుల ఎన్నికలలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కును సద్వినియోగపరచుకోవలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టిఎన్జీవో కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి,ఆశ్వక్, శశిధర్, సత్యం, నగేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాల పట్ల

# విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

సిద్ధిపేట పవర్ దినపత్రిక: సైబర్ నేరాల పట్ల అలాగే ఆడవారిపట్ల జరుగుతున్న అఘాయిత్యాలపట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చేర్యాల ప్రొబేషనరీ మానస అన్నారు. సిద్దిపేట 'షీ టీమ్' వారి ఆధ్వర్యంలో కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పి.ఎన్.చంద్రశేఖర్ రావు గారి అధ్యక్షతన నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొని ఆమె ప్రసంగించారు. ఎవరైనా ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే షి టీమ్ నమ్బర్ కు ఫోన్ చేయాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సూచించారు. ఆడవారిపై జరిగే నేరాల పట్ల




ప్రశాంతి, సైబర్ నేరాల పట్ల కృష్ణ అవగాహనా కల్పించారు. మోసగాళ్ళ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఉపాధ్యాయులు రమేశ్ ,కృష్ణమూర్తి, రామకృష్ణ, లింగయ్య, కాంతికృష్ణ,మమత, అరుణ, సాజిదా,ప్రీతి, సి ఆర్ పి రవీందర్, దినేశ్, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన.. ఆపద్బాంధవుడు..!



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్ధిపేట పట్టణానికి చెందిన వ్యక్తి సిద్ధిపేట ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న కానిస్టేబుల్ శేఖర్ వెంటనే స్పందించి మిత్ర బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేశారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉద్యమకారుడు సర్దార్ రవీంద్ర సింగ్ గెలిపించండి








**సిద్దిపేట పవర్ దినపత్రిక:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుడు సర్దార్ రవీంద్ర సింగ్ కి విజయ బావుటా ఎగురవేయండని శాతవాహన జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో శాతవాహన జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు చెన్నమల చైతన్య మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెదక్ సంగారెడ్డి సిద్దిపేట జిల్లాలలో ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు దాదాపుగా 150 తిరిగి సర్దార్ రవీందర్ సింగ్ కి మద్దతు ప్రకటించమంటే ప్రతి ఒక్క టీచర్ లెక్చరర్ సంపూర్ణ చేశారని ఆశీర్వదించారన్నారు. మేమందరము పైసలకు లొంగమని పేదోడు గరీబోడు పేదలకు పెన్నిధి రూపాయి తోటే చరిత్ర సృష్టించిన మనసున్న మహానాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు సర్దార్ రవీందర్ సింగ్ వైపే ఉన్నామని సంపూర్ణ మద్య ప్రకటించారు. ఏది ఏమైనప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలో పట్టబద్రులంతా రవీందర్ సింగ్ కి మద్దతుగా నిలవడం విజయ సంకేతమన్నారు. ఆత్మాభిమానం చంపుకున్నోళ్లకు ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తికి జరుగుతున్న ఎన్నిక, విద్యా వ్యాపారవేత్తలకు, విద్యావంతులకు జరుగుతున్న ఎన్నిక అన్నారు. క్యాస్ట్ క్యాష్ పర్సన్స్ కు కమిట్మెంట్ ఉన్న పర్సన్ జరుగుతున్న ఎన్నికల సెంటు చుక్కల అంగీలు చెమట చుక్కల అంగీలు ( వేసుకున్న )తొడుక్కున్న నాయకులకు జరుగుతున్న ఎన్నిక అన్నారు. పట్టభద్రులయ అభివృద్ధి లక్ష్యంగా ధ్యేయంగా ఒక రూపాయి తోటే సేవ చేయచ్చునని నిరుపేద మట్టమధుడు అందరికీ ఒక రూపాయి తోటే ఐదు లక్షల జీవిత ప్రమాద బీమా కల్పిస్తానని మాట ఇచ్చాడు కనుకనే మేము అందరం కులం చూడలేదు మతం లేదు రంగు చూడలేదు కేవలం ప్రజా సమస్యల పైన కొట్లాడే వ్యక్తి కనుకనే శాతవాహన జేఏసీ ఆధ్వర్యంలో 200 మందిని కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. కరీంనగరు స్మార్ట్ సిటీగా మేయర్ గా ఉన్నప్పుడే భారత దేశ చరిత్ర పటంలో పేరు తీసుకురావడం ఒక రూపాయికి అంత్యక్రియలు, ఒక రూపాయికే ఇంటింటికి నల్ల, మధ్యాహ్నం భోజన పథకం ఇలా ఎన్నో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కనుక బలిసినోళ్లంతా ఒకవైపు ఉన్నారు బక్కోడు ఉన్నాడు కాబట్టి ఈ ఉమ్మడి జిల్లాలో అందరు కూడా ఆలోచించి వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మచ్చలేని నాయకుడు అనునిత్యం పోరాడే వ్యక్తి ప్రజా సమస్యలపై అంబులెన్స్ లాగా అందుబాటులో ఉండే వ్యక్తి సర్దార్ రవీందర్ సింగ్ కి పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా మతాలకు ఓటు వేసి గెలిపించాలని అందరికీ చేతులు జోడించి మొక్కుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆకినపల్లి నరేష్, బండ అశోక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.









# తిట్లు తిట్టి సీఎం అయినవాళ్లను ప్రజలు హర్షించరు

**- ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై రేవంత్ కి చిత్తశుద్ధి లేదన్న అరుణ**

**- రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపణ**

హామీలను అమలుచేయకపోతే ప్రజలు రాష్ట్రం నుంచి రేవంత్‌నే బహిష్కరిస్తారని వ్యాఖ్యమహబూబ్‌నగర్ బీజేపీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ ప్రజలను దూషించి ముఖ్యమంత్రి అయితే, రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను దూషించి ముఖ్యమంత్రి అయ్యారని ఆమె అన్నారు. దూషణలతో ముఖ్యమంత్రులైన వారిని ప్రజలు హర్షించరని ఆమె వ్యాఖ్యానించారు. నిన్న జనగామ జిల్లాలో డీకే అరుణ పర్యటించిన సందర్భంగా రేవంత్‌పై ఆమె ఈ విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని డీకే అరుణ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కులగణనలో పాల్గొనని వారిని రాష్ట్రం నుంచి బహిష్కరిస్తామని అనడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. అలా అనడానికి రేవంత్ రెడ్డి ఎవరు? ఆయనకు ఏం హక్కు ఉందని ఆమె నిలదీశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర ప్రజలే




రేవంత్ రెడ్డిని బహిష్కరిస్తారని ఆమె హెచ్చరించారు. కులగణన సర్వేలో వ్యక్తిగత వివరాలు, ఆస్తులతో పాటు ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వారన్న వివరాలు ఎందుకు సేకరిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు ఎక్కడెక్కడి నుంచో వచ్చి భయంతో పాల్గొన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ చేసిన సర్వేను రేవంత్ రెడ్డి ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో అక్రమాలు, అవినీతి జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని డీకే అరుణ ప్రశ్నించారు.